

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం, 11 జూలై 2024

పేజీలు : 03

## పాఠశాల... అమ్మ ఒడి లాంటిదీ

రామారెడ్డి, జులై 10, సూర్య మేజర్ న్యూస్

పాఠశాల అమ్మ ఒడిలాంటిదీ ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యు లు మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఉప్పల్ వాయి గురుకుల పాఠశాలను సందర్శించిన ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య, తాను చదువుకున్న గురుకుల పాఠశాల ఎంతోమంది పూర్వా విద్యార్థులు ఉన్నత శిఖరా లు అధిరోహించి ఉన్నత స్థాయికి ఎదిగిన ఘనత ఉప్పల్వాయి గురుకుల పాఠశాలకు ఉందని గుర్తు చేశారు. ఈ హాస్టల్లో చదివే విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురు వులకు మంచి పేరు తెస్తూ , ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా గురువులు చెప్పిన మాటలను వింటూ విద్యార్థులు క్రమశిక్షణ లో నడుచుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులపై గురువులు కొంతమంది క్రమశిక్షణ లోపించిందని విద్యార్థులను కొంచెం గట్టిగానే శిక్షించారని ఆరోపణలు వచ్చినప్పటికీ దయచేసి గురువులు విద్యార్థులకు తమ పిల్లల్లా భావించి ప్రేమతోనే క్రమశిక్షణ విద్యాబుద్ధులు నేర్పి వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టి ఉప్పల్ వాయి రెసిడెన్షియల్ హాస్టల్ కు గురువులు కానీ విద్యార్థు లు కానీ గొప్ప పేరు తీసుకురావాలని తెలియజే శారు .హాస్టల్లో ఉన్న సమస్యలను గౌరవ శాసన సభ్యులు మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు బుక్స్ పెన్నుల పంపిణీ .

బీర్కూర్, జులై 10, సూర్య మేజర్ న్యూస్

బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరిజనవాడ అంగన్వాడి కేంద్రములోని పిల్లలకు నోటుపుస్తకాలు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేకల గాలయ్య, కోశాధికారి డాక్టర్ రమేష్ సీతాలే, మేకల విట్టల్, లయన్స్ క్లబ్ సభ్యులు పెండ్యాల రమేష్, సాయికృష్ణ, మేకల పవన్ పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...





ఎల్లారెడ్డి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లోని 1వార్డ్ ,2,వార్డ్ 11వార్డ్ 3వార్డ్ లకు సంబందించిన 3.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బుధవారం శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ., త్వరలో మిగితా వార్డులో కూడా అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడానికి పనులు జరుగుతున్నాయి అని అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో ఉన్న పురాతన భావిని అభివృద్ధి చేసి ఎల్లారెడ్డి పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటుకు కృషి చేస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మెన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం,పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, మైనార్టీ నాయకులు గాయజొద్దిన్, నాగం గోపి కృష్ణ,నాగం శ్రీనివాస్ , రెండో వార్డ్ మహిళా కౌన్సిలర్ మహేశ్వరి విద్యాసాగర్ తిరుపతి గా, బిట్ల సురేందర్, మహమ్మద్ అజర్, మమ్మద్ ఇంతియాజ్, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హామీలు ఏమయ్యాయి? : కాంగ్రెస్ నాయకులు



రాజంపేట, జూలై 10, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బెసచంద్ర%శీ% మాట్లాడుతూ., నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే ఎలక్షన్లో ముందు కామారెడ్డి నియోజకవర్గ కి ఎన్నో హామీలు ఇచ్చినారు. సుమారు 8 నెలలు గడిచినా కూడా ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. మండలానికి ఎన్నో హామీలు ఇచ్చినారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. మీరు తయారు చేసుకుని మేనిఫెస్టోను మీరు విడుదల చేసినారు. మీ సొంత డబ్బులతోని మండలానికి మల్టీప్లెక్స్ హాస్పిటల్ క్రీడా మైధానము రైతు కలలు ఎన్నో హామీలు ఇచ్చినారు కానీ ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదు మీరు చేసిన వాగ్దానాలపై రాజంపేట ప్రజలు ఎప్పుడెప్పుడు అభివృద్ధి చేస్తారని ఎదురు చూస్తున్నారు కానీ మీరు పదవుల మీద ఉ న్నంత శ్రద్ధ అభివృద్ధి మీద లేదని నిరూపితమైనది కావున ఇప్పటికైనా అభివృద్ధి మీద దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాజంపేట కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి మాజీ వార్డ్ నెంబర్ ఇమ్రాన్ అలీ మాజీ కోఆప్షన్ నెంబర్ హైమద్ అలీ. మాజీ వార్డ్ నెంబర్ కొప్పుల నరేష్ బీసీ సెల్ అధ్యక్షులు తొడంగల్ సీదరాములు మైనార్టీ నాయకులు షాదుల్ పందుల చిన్నస్వామి. దొబ్బల భీమయ్య. గ్యార బాలయ్య. హైమద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 10, సూర్య మేజర్ న్యూస్

బుధవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కాసుల బాలరాజుకి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు.

**ఎల్లారెడ్డి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం లో బుధవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, లింగంపేట్, మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ప్రభాకర్ , రెవిన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,. చేన్న లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ , సొసైటీ డైరెక్టర్ గోపికృష్ణ, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు నాగం శ్రీనివాస్ ,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పప్పు వెంకటేశం తో పాటు, మైనార్టీ నాయకులు షేక్ గయాజుద్దీన్, యువ నాయకుడు మహమ్మద్ అజార్, ఆయా గ్రామాల మాజీసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# బీర్ష్బా కంపెనీ పై కేసు నమోదు

- కంపెనీ ప్రతినిధుల ఇళ్లకు సీజ్..
- పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

బీర్షేబా కంపెనీ పై కేసులు నమోదు చేసి, ఆ కేసులలో నేరస్తుడు షైక్ ఇస్మాయిల్, అతని భార్య సమీన, వారి కుటుంబ సభ్యులు, మొదలగు వారి పేరు మీద ఉన్న ఆస్తులను సీజ్ చేయడం జరిగింది. ఇంకా ఆ కేసువిచారణలో నడుస్తుంది. అయితే గత 9 వ తారీకు మంగళవారం తెల్లవారు జామున కామారెడ్డి పట్టణమునకు చెందిన లాలమ్మల అంజన్ కుమార్ అనే వ్యక్తి, 2020 లో కామారెడ్డి పట్టణ పోలీస్ వారు సీజ్ చేసిన బీర్షేబ కంపని యొక్క ఆఫీస్, వివేకానంద కాలనిలో గల దాని యొక్క తాళం తీసి, అందులో ఉన్న టేబుల్ లను, కుర్చీలను, ఇతర వస్తువులను ఒక డీసీఎం వ్యాన్ లో ఎక్కించుకుని తీసుకెళ్తుండగా, అది గమనించిన స్థానికులు పోలీస్ వారికి తెలియజేయగా, అట్టి డీసీఎం తో సహా పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి విచారణ చేయగా, లాలమ్మల అంజన్ కుమార్ అనే వ్యక్తి 2023వ సంవత్సరంలో షేఖ్ ఇస్మాయిల్ భార్య సమీనా పేరు మీద ఉన్న ఒక ఓపెన్ ప్లాట్ నీ కొనుగోలు చేసినాడు. అయితే ఆ ప్లాట్ అనేది పోలీస్ కామారెడ్డి వారిచేత 2020 వ సంవత్సరంలోనే సీజ్ చేయబడింది. ఆ విషయం తెలిసి కూడా లాలమ్మల అంజన్ కుమార్ షేఖ్ ఇస్మాయిల్ వద్ద నుండి ఆ ప్లాట్ తో సహా ఉన్న ఇంటిని కొనుగోలు చేసినాడు. సీజ్ చేసిన ఇంటిని కొనుగోలు చేయడమే కాకుండా, అందులో సీజ్ చేసిన వస్తువులను తాళం తీసి దొంగతనంగా తీసుకెళ్తున్న అంజన్ కుమార్ పై కేసు చేయడం జరిగింది. తిరిగి ఆ ఇంటిని మరోసారి సీజ్ చేయడం జరిగింది అని పోలీసు అన్నారు. ప్రజలందరికీ ముఖ్యమైన విన్నపం ఏమనగా, బీర్షబ కేసు లో సీజ్ చేయబడిన స్థిర, చర ఆస్తులను ఎవరు కూడా కొనుగోలు చేయకూడదని, షేఖ్ ఇస్మాయిల్ అతని కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న ఆస్తులను ఎవరైనా కొనుగోలు చేసినట్లయితే, కొనుగోలు చేసిన వారి మీద, అమ్మిన వారి మీద చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోబడుతాయి అని, అంతేగాక ఇప్పటికే ఎవరైనా అలా తెలియకుండా వారి యొక్క ఆస్తులను కొనుగోలు చేసినట్లయితే వెంటనే మాకు తెలియచేయాలని, లేనిచో ఆ తర్వాత ఇన్వెస్టిగేషన్ లో మాకు తెలిసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## బీమా చెక్కు అందజేత

**సదాశివనగర్, జులై 10, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం భూంపల్లికి చెందిన తీపిరిశెట్టి రజినీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి నిజామాబాద్ పోస్టల్ అధికారి జనార్దన్ రెడ్డి రూ 10.లక్షల బీమా చెక్కును అందించారు. బాధితుడు భూంపల్లి పోస్ట్ ఆఫీస్ లో ఇన్సూరెన్స్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఐపీఓ సుస్మిత బెనర్జీ, ఉమ్మడి జిల్లా ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్, సదాశివనగర్ ఎస్ పిఎం జగన్, భూంపల్లి బిపిఎం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలి

**బిక్కనూర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో శివప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. డిమాండ్స్ డే సందర్భంగా మండల ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఆర్సి అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ సభ్యులు రేణుక, ఇందిరా, సవిత, మంజుల, వనజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ ని కలిసిన బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు.

**బీర్కూర్, జులై 10, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజు అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కాసుల బాలరాజుని శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శశికాంత్ రాజు ఆరిఫ్ కొరిమే రఘు మన్నన్ తదితరులు ఉన్నారు.



## విద్యుత్తు అంతరాయం. వినియోగదారులు సహకరించాలి.

### డి ఈ గణేష్

**ఎల్లారెడ్డి, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని సర్వపూర్ సెక్షన్ లోని గ్రామాలు సర్వాపూరు, పెద్దపోతంగల్, గండివేట్ , పేట్ సంఘం ,సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా గురువారం మరియు శుక్రవారం రెండు రోజులు మధ్యాహ్నం ఒకటి గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 132 కేవి ఉపకేంద్రము భూంపల్లి లో మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయము ఉంటుంది అని ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ డి ఈ గణేష్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున వినియోగ దారులందరు సహకరించాలని కోరారు.



## పోల్కంపేటలో పీరీల ప్రతిష్టాపన

**లింగంపేట్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని పొల్కంపేట్ గ్రామంలో బుధవారం పీర్లను ప్రతిష్టించారు. హస్సేన్, హుస్సేన్, మౌలాలి,నాలెహజాద్, ఖాసీందుల పీరీలు త్యాగానికి ప్రతీకగా ప్రతిష్టించి మొహరం పండగ నిర్వహిస్తామని నిర్వాహకులు సయ్యద్ మోహిద్ తెలిపారు. ఆదివారం ఉదయం మౌలాలి సవారీ ఉంటుందన్నారు. సోమవారం ఉదయం ఖాసీందూల సవారీ మంగళవారం ఉదయం నాలెహజాద్ సవారీ ఉంటుందని పేర్కొన్నారు. 17 తేదీ బుధవారం రోజున ఉదయం బిఫాతిమా, హస్సేన్,హుస్సేన్ సవారీలు ఉంటాయన్నారు. 9 రోజులు పీర్లను భక్తి శ్రద్ధలతో భక్తులు పూజిస్తూ మొక్కులు తీర్చుకుంటారన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కూడ పీర్లను ప్రతిష్టించారు.



## ప్రమాదాలు జరగకుండా స్కూల్ బస్సులను నడపండి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జులై 10**

కామారెడ్డి జిల్లాలో స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవరులు యజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు .అంతేకాకుండా బస్సు డ్రైవరు ఇప్పుడు బస్సులు రిపేర్ రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ., జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో స్కూల్ బస్సు ప్రమాదాలు తక్కువ జరిగిందని ఈ సంవత్సరం కూడా స్కూలు బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవరు యాజమాన్యాలు తో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని స్కూల్ యాజమాన్యాలను కోరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాలో 98% బస్సులు ఫిట్నెస్ చేసుకున్నాయని స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవరు యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తో పాటు జిల్లా ఎస్పీసింధు శర్మ,అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ సిబ్బంది నాగలక్ష్మి రజనీ భాయ్ సాండ్ రీఛార్జ్ అఫ్రోయుద్దీన్ కానిస్టేబుల్స్ హెూంగార్డ్స్ మరియు 200 మంది స్కూల్ బస్సు డ్రైవర్ స్కూల్ యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**బిక్కనూర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాసుల బాలరాజు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఉండి కష్టకాలంలో కూడా పార్టీని వదలకుండా పనిచేసినందుకు ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ పదవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లభించిందని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## అడ్లూరు జడ్పిహెచ్ఎస్ పాఠశాల స్కూల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జులై 10**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ అడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలనుమున్సిపల్ చైర్మన్ విద్యార్తులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సరిగా లేనందున నిర్వాహకులు, సిబ్బంది పై మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు భోజనాన్ని సమయపాలన ప్రకారం, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్లు సక్రమంగా లేనందున ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తనిఖీ సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుజాత,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మండలంలో మూడు రోడ్డు ప్రమాదాలు ...ఇద్దరు మృతి ముగ్గురికి గాయాలు





**బిక్కనూర్, జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో బుధవారం జరిగిన వేరువేరు మూడు రోడ్డు ప్రమాదాలలో ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ శివారు ప్రాంతంలో టాటా ఏసీ వాహనం డివైడర్ ను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న కరీంనగర్ కు చెందిన శేఖర్ (47) అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలు కాగా కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. అలాగే 44వ జాతీయ రహదారిపై స్కూటీ పై వెళ్తున్న నిజామాబాద్ కు చెందిన షేక్ షకీల్ (27) స్కూటీపై వెళ్తుండగా వెనుక నుండి కంటైనర్ వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించగా అక్కడ మృతి చెందినట్లు అతనితోపాటు ఉన్న జుబేర్ అనే యువకునికి గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. అలాగే జాతీయ రహదారిపై టాటా ఏసీ వాహనం బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరూ వ్యక్తులకు గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. కాగా 24 గంటల వ్యవధిలో మూడు రోడ్డు ప్రమాదాలు జరగడంతో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గుర గాయపడడంతో పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలి.

**సదాశివనగర్, జులై 10, సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు బుధవారం తహశీల్దార్ గంగాసాగర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్య తిరేక విధానాలు విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా అధ్యక్షుడు బాల్ నర్స్, గ్రామ ఫంచాయతి మండల అధ్యక్షుడు సాయిలు, అంగన్వాడీ మండల అద్యక్షులు సునంద, సిద్ధలక్ష్మీ, కె. సునంద, మౌనిక, అనురాధ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.